అండర్‌పాస్‌ల నిర్మాణమెప్పుడో..

- జాజిరెడ్డిగూడెం శివారులో రెండు ప్రాంతాల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు
- సుమారు రూ.3కోట్లతో ఎస్టిమేషన్ తయారు చేసిన అధికారులు
- త్వరలో అండర్‌పాస్‌లు నిర్మించాలని కోరుతున్న ప్రయాణికులు


ప్రమాదకరంగా ఉన్న జాజిరెడ్డిగూడేనికి వెళ్లే దారి


కొత్తగూడెం వెళ్లే దారి..

అర్వపల్లి : ప్రయాణికుల సౌకర్యార్థం గతంలో కేంద్ర ప్రభుత్వం సిరోంచ–రేణిగుంట జాతీయ రహదారిలో భాగంగా నకిరేకల్–తానంచర్ల రోడ్డును విస్తరించింది. రోడ్డు విస్తరణ సందర్భంగా ఈ హైవేపై కొన్ని చోట్ల అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా అప్పట్లో సాధ్యపడలేదు. అండర్‌పాస్‌లు లేకపోవడంతో హైవేపై ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాలను నివారించాలని కోరుతూ మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం ప్రజలు కొన్ని నెలల కింద ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఎన్‌హెచ్ విభాగం స్పందించి ఈ హైవేపై బ్లాక్‌స్పాట్‌లను గుర్తించారు. కానీ అండర్ పాస్‌ల నిర్మాణాలు మాత్రం చేపట్టలేదు.

ప్రతిపాదనలకే పరిమితం..

365హైవే నకిరేకల్ నుంచి తానంచర్ల వరకు 66కి.మీ ఉంటుంది. అయితే ఈ రోడ్డు విస్తరణ పనులను రూ.298కోట్లతో 2017లో ప్రారంభించి 2021లో పూర్తి చేశారు. కాగా 66కి.మీ రోడ్డుపై హైవే నుంచి జాజిరెడ్డిగూడేనికి వెళ్లే దారి, మూసీ వంతెన వద్ద జాజిరెడ్డిగూడెం నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రదేశాలను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించారు. ఈ ప్రదేశాలను ఆరు నెలల కిందట ఎన్‌హెచ్ విభాగం సూర్యాపేట డీఈఈ బాలునాయక్ పరిశీలించి వెళ్లారు. ఈ రెండు చోట్లలో ప్రమాదాల నివారణ కోసం సుమారు రూ.3కోట్లతో అండర్‌పాస్‌ల నిర్మాణానికి ఎస్టిమేషన్ తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఈ ప్రతిపాదనలు వెళ్లి ఆరు నెలలు దాటినా ఇంతవరకు నిధులు మంజూరు కాలేదు. అండర్‌పాస్‌ల నిర్మాణం జరిగితే జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ప్రజలతోపాటు ఈ హైవేపై వెళ్లే ప్రయాణికుల ఇబ్బందులు తీరనున్నాయి.

అండర్‌పాస్‌ల నిర్మాణానికి పోరాటం



"జాజిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే దారి, జాజిరెడ్డిగూడెం నుంచి కొత్తగూడెం వెళ్లే దారి ప్రాంతాల్లో హైవేపై అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం జాజిరెడ్డిగూడెం సోషల్‌ఫోరం ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా పోరాడుతున్నాం. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణికులతో పాటు మూగజీవాలు చనిపోయాయి. ఇటీవల హైవే అధికారులు అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించామని చెబుతున్నా నిధులు మంజూరు కాలేదు. వెంటనే అండర్‌పాస్‌లు నిర్మించి ప్రమాదాలను అరికట్టాలి.

– చొల్లేటి రమణ, జాజిరెడ్డిగూడెం

ప్రతిపాదనలు ఆర్వోకు వెళ్లాయి



"జాజిరెడ్డిగూడెం ప్రాంతంలో 365హైవేపై రెండు చోట్ల అండర్‌పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ఈ ప్రతిపాదనలు ఆర్వోలో ఉన్నాయి. త్వరలోనే నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంది. కాగానే పనులు ప్రారంభిస్తాం.

– ధరావత్ బాలునాయక్, ఎన్‌హెచ్ విభాగం డీఈఈ

క్లుప్తంగా

కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ హర్షణీయం


హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్ గౌడ్

తిరుమలగిరి : తాటి, ఈత చెట్లు ఎక్కే గీత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేయడం హర్షణీయమని గౌడ సంఘం నాయకుడు కోల రమేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు


పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : వర్షాలు సమృద్ధిగా కురవాలని పాత సూర్యాపేటలోని శ్రీ చక్రగిరి నరసింహస్వామి గుట్టపై నెమ్మికల్, పాత సూర్యాపేట గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం వరద పాశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టపై ఉన్న నరసింహస్వామి కోనేరులో నీటిని ఎత్తిపోసి కోనేరును శుభ్రపరచారు. అక్కడే ఉన్న నవగ్రహాలకు విశిష్ట పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నార్ల చక్రయ, వంగపల్లి లక్ష్మయ్య, వీరబోయిన సుందరయ్య, మానపూరి సత్యనారాయణ, కరారి శంకర్, వేల్పుల మల్లిఖార్జున్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పనులు

నడిగూడెం : నడిగూడెం మండలంలోని సిరిపురం గ్రామ సమీపంలో ఉన్న 200సంవత్సరాల నాటి శ్రీరంగనాయకస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు కొద్దిరోజులుగా ముమ్మరంగా జరుగుతున్నాయి. 30ఏళ్లుగా ఆలయంలో ఎలాంటి పూజలు లేకుండా శిథిలావస్థకు చేరింది. దీంతో సంబంధిత దేవాదాయశాఖ ఏడాది కిందట రూ.40లక్షలు మంజూరు చేసింది. అలాగే గ్రామస్తులు రూ.10లక్షలు విరాళాలు సేకరించారు. ఆ నిధులతో ఆలయ పునఃనిర్మాణ పనులు చేపట్టారు.

వెంకన్న మృతి తీరని లోటు

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ భర్త పులుసు వెంకన్న మృతి గ్రామాభివృద్ధికి తీరని లోటని వివిధ పార్టీల నాయకులు అన్నారు. ఆదివారం వెంకన్న భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం నాయకులు మున్నా మల్లయ్య, పెద్దింటి రంగారెడ్డి, కందాల శంకర్‌రెడ్డి, బత్తుల విద్యాసాగర్, దగ్గుల మల్లయ్య, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వెంకన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పీఓడబ్ల్యూ సభ్యత్వ నమోదు


పాతసూర్యాపేటలో సభ్యత్వ నమోదులో పాల్గొన్న మహిళలు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో ఆదివారం ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా నాయకుడు సామ ఉపేంద్ర మాట్లాడారు. దేశంలో స్త్రీలు అభద్రతా భావానికి గురవుతున్నారని అన్నారు. స్త్రీలకు రక్షణ లేకపోగా వారి హక్కులను హరించి వేస్తున్నారని తెలిపారు. ఈ దేశంలో కనీసం స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మహిళల ఓటు బ్యాంకును రాబట్టుకోవడానికి అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. స్త్రీలు సమాజంలో ఆత్మగౌరవంతో బతికేలా చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపై ఉందని అన్నారు. నేటి యువత ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు సుగుణమ్మ, జ్యోతి, వీరమ్మ, మరియమ్మ, మమత, నాగమ్మ, తలకొప్పుల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ట్రాక్టర్ మెకానిక్‌లు


మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మెకానిక్‌లు

సూర్యాపేట : తమతోపాటు పనిచేస్తున్న వ్యక్తి అకాల మృతిచెందడంతో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు అంతా కలిసి బాధిత కుటుంబానికి తమవంతుగా ఆర్థికసాయం అందించారు. మెకానిక్ కందాల శ్రీనివాస్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆదిత్య గ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి బాధిత కుటుంబానికి రూ. లక్ష ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ, ఉపాధ్యక్షులు అక్బర్, పల్స మహేష్, కోశాధికారి అనిల్, రాయపాటి శ్రీను, కుంచారపు నాగిరెడ్డి, యూసుఫ్ ఖాన్, బంధనాదం రాజు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ


వెంపటిలో బోనాలతో ర్యాలీగా వెళ్తున్న గ్రామస్తులు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బట్టుగూడ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో బోనాలను తయారుచేసుకొని గ్రామంలోని వీధుల గుండా ర్యాలీగా ఆలయం వద్దకు వెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని దేవతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

అర్వపల్లి : కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం గూడెం గ్రామానికి చెందిన రికార్డు అసిస్టెంట్ తెడ్డు ప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్ వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అతడి మృతికి కారణమైన డీటీపై వెంటనే చర్యలు తీసుకోవాలని పూర్వ వీఆర్‌ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర కోచైర్మన్ దాసరి వీరన్న కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రసాద్‌ను 11నెలలుగా తాడ్వాయి డిప్యూటీ తహసీల్దార్ వేధిస్తున్నాడని చెప్పారు. డీటీని సస్పెండ్ చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రికార్డు అసిస్టెంట్‌లు చిత్తలూరి స్వామి, చరణ్‌రాజ్, బాలస్వామి, మల్లేష్, లతీఫ్, భాస్కర్, సాయి, జ్యోతి, ఉమ, రమేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు


అర్వపల్లి : పీర్ల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


మద్దిరాలలో..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో మొహర్రంను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. వివిధ పేర్లతో పిలవబడే పీర్లను ఆదివారం హిందూ, ముస్లింలు కలిసి వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ముజావర్ మహమ్మద్ మౌలానా, నిర్వాహకులు కోటమర్తి నర్సయ్య, వెంకన్న, శ్రీనివాస్, వీరయ్య, అలీ పాల్గొన్నారు.

నూతన పీర్లకొట్టం ప్రారంభం

మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పీర్లకొట్టంను ఆదివారం డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బొల్లం లింగరాజు, దిర్శనపు యాదయ్య, ముజావర్ జానిమియ, అజీమ్, అజయ్, అజారుద్దీన్, నల్లగుంట్ల రవి, అమీనుద్దీన్, లచ్చయ్య, యోగేందర్, ఉపేందర్, రాజేష్, రమేష్, రవి, సురేష్, అనిల్, చిరంజీవి, సంతోష్, సోమయ్య, రవీందర్‌నాయక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


కాసర్లపహాడ్‌లో పీర్లకొట్టంను ప్రారంభిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి

మద్దిరాల : మొహర్రంను ఆయా గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మండల కేంద్రంలో ఆదివారం పీర్లను ఊరేగింపుగా తిప్పారు.

ఘనంగా ఎమ్మెల్యే సామేల్ జన్మదిన వేడుకలు


తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్, తదితరులు


అర్వపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..


తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యేలు


నాగారంలో కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం పని చేస్తానని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదినం సందర్భంగా ఆదివారం తిరుమలగిరి మార్కెట్ యార్డులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక తెలంగాణ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 61 కిలోల కేక్‌ను కట్ చేశారు. జన్మదిన వేడుకల్లో నకిరేకల్ శాసన సభ్యుడు వేముల వీరేషం, ఆలేరు శాసన సభ్యుడు బీర్ల అయిలయ్య, మిర్యాలగూడెం శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, మండల పార్టీ అధ్యక్షుడు వై.నరేష్, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, జమ్మిలాల్, రాజయ్య, జితేందర్, రాపాక సోమేష్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు ఎం.ఎ.ఖలీమ్, జిల్లా నాయకుడు రాపాక సోమేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను అర్వపల్లిలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మొదట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం కేక్ కట్‌చేశారు. ఆ తర్వాత జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, తిమ్మాపురం పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డిలు కలిసి మరో కేక్‌ను కట్ చేశారు. అలాగే తిమ్మాపురంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్యలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ శాఖల నాయకులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కదారి రజినీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారంలో కేక్ కట్ చేశారు. అలాగే మండలంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దోనకొండ రమేష్, కదారి సోమయ్య, బిక్కి శ్రీను, కొంపెల్లి శ్రీను, కొమ్ము యాకస్వామి, చిప్పలపల్లి శివ, పేరం రాంబాబు, ఎల్క శ్రీను, చిప్పలపల్లి మల్లేష్, కడియం యాదగిరి, పాదిల విజయ్, కల్లోజు ప్రవీణ్ పాల్గొన్నారు.

నాగారంబంగ్లాలో..

నాగారంబంగ్లాలో ఎమ్మెల్యే సామేల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పసుపులేటి వెంకట్‌రెడ్డి, నాతి వీరమల్లు, యారాల ఇంద్రసేనారెడ్డి, కన్నెబోయిన వెంకటభిక్షం, ఎల్మకంటి సోమన్న, మంగదుడ్ల దశరథ, కొలిపాక సాయికుమార్, చంద్రశేఖర్, పరశురాములు పాల్గొన్నారు.

నూతనకల్ : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, కందాల మల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, పసుల అశోక్, బద్దం ప్రశాంత్, తాదూరి లింగయ్య, చురుకంటి చంద్రారెడ్డి, జటంగి గణేష్, బండారు లింగారెడ్డి, సాబాది వాసు, తొనుకునూరి సైదులు, లింగాల రామచంద్రు, పగిళ్ల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్ల యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న సుమతి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక అమృతమల్లు, మాన్‌సింగ్, కొమ్ము వెంకన్న, కొమ్ము అంజయ్య, ఎల్లు శ్యాంరెడ్డి, పాల బిందెల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నలమాస ఉపేందర్, అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా సీడీ ఆవిష్కరణ

తుంగతుర్తి : తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామేల్ జన్మదినం సందర్భంగా గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రుద్ర రాంచందర్ తన సొంత ఖర్చులతో పాటల సీడీని రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్‌పై రాచకొండ రంగన్న రాసిన పాటను గానుగుబండ గ్రామానికి చెందిన పోలేపాక నవీన్ పాడినట్లు తెలిపారు. ఆ సీడీని ఆదివారం ఎమ్మెల్యే సామేల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రుద్ర రాంచందర్, పోలెపాక సుదర్శన్, పోలెపాక అంజయ్య, అబ్బగాని వేణు, సంతోష్, ముత్తయ్య, అనిల్ పాల్గొన్నారు.


సామేల్‌కు సీడీ అందజేస్తున్న గ్రామస్తులు


అర్వపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


నూతనకల్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


మద్దిరాలలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


నాగారంబంగ్లాలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–2006 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తరగతి గదుల్లోని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నకిరేకంటి రవి, శ్రవణ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాయితీలు అందించాలి

మునగాల : నియోజకవర్గంలోని క్రైస్తవులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను అందించాలని, అందుకు తనవంతు కృషిచేస్తానని పెనుయేలు సంఘాల వ్యవస్థాపకుడు బిషప్.డా.జె.సుదర్శనం అన్నారు. నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీకి అధ్యక్షుడిగా సుదర్శనం ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో ఆదివారం మండల కేంద్రంలోని పెనుయేలు వర్షిప్ సెంటర్‌లో సంఘం సభ్యులు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా సుదర్శనం మాట్లాడారు. ప్రతి మండల కేంద్రంలో క్రైస్తవుల సమాధులకు స్థలాలు, క్రిస్టియన్ భవన్‌ల నిర్మాణానికి, క్రిస్టియన్ మైనార్టీలకు రుణాలు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయం జరిగేంతవరకు పోరాడుతానని అన్నారు. కార్యక్రమంలో కె.రాజు, పి.కరుణ, జె.మార్తమ్మ, ఎల్.పూలమ్మ, కె.ఉపేందర్, కత్తి శ్రీను, ఎస్.వాణి, తబిత, తిరుమల, సంతోషమ్మ, పి.కరుణాకర్, అంజలి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత


తిరుమలగిరి : మర్రికుంట తండాలో ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు


గొట్టిపర్తిలో మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న బీసీ కమిషన్ సభ్యుడు

తుంగతుర్తి : మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగాని మల్లికార్జున్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కోతి కిషోర్‌గౌడ్ ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సహకార సంస్థ నుంచి మంజూరైన రూ.25వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని వెంకన్నగౌడ్, ముత్యం యాకయ్య, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కోతి యాకయ్య, తాళ్లపల్లి యాకన్న, గునిగంటి నగేష్, నాలి మురళి, ముత్యం నర్సయ్య పాల్గొన్నారు.

స్నేహితుల ఆర్థికసాయం..

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం మర్రికుంట తండాకు చెందిన బానోతు సురేష్ తల్లి బానోతు రాజమ్మ గుండెపోటుతో మృతి చెందారు. దీంతో సురేష్ పదవ తరగతి స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్, ఆర్.నరేష్, టీక్యా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో రైతు మృతి

మద్దిరాల : పొలం దున్నుతుండగా ట్రాక్టర్ ప్రమాదంలో డ్రైవర్(రైతు) మృతి చెందిన సంఘటన మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. చందుపట్ల గ్రామానికి చెందిన గొడిచర్ల భిక్షం(60) ట్రాక్టర్‌తో తన వ్యవసాయ భూమిని దున్నుతున్నాడు. ఈ క్రమంలో గతంతో పైప్‌లైన్ వేసిన ప్రాంతంలో ట్రాక్టర్ రెండు చక్రాలు దిగబడ్డాయి. దీంతో అతడు వెనుకభాగంలో ఉన్న కల్టివేటర్‌ను తీసేసి ట్రాక్టర్‌ను బయటికి లాగే ప్రయత్నం చేశాడు. అయితే ట్రాక్టర్ ముందు భాగం ఒక్కసారిగా పైకిలేవడంతో వెనకాల ఉన్న కల్టివేటర్‌కు, స్టీరింగ్‌కు మధ్య అతడు ఇరుక్కున్నాడు. దీంతో ఊపిరి ఆడకపోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. రాత్రి అయినా భిక్షం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా అతడు మృతిచెంది ఉన్నాడు. వెంటనే స్థానికులు పోలీసులకు తెలియజేయడంతో వారు అక్కడకు చేరుకొని మృతదేహానికి పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.